క్లుప్తంగా

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



నెల్లూరు (టౌన్) : స్థానిక మౌంట్ లిటరా గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ నృత్యాలు, ఫ్యాన్సీ డ్రస్సులతో అలరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ధనరాజ్, అకడమిక్ కో–ఆర్డినేటర్ దినేష్, ప్రిన్సిపల్ రూపశ్రీ, ప్రభ, మంజుల పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో యాగం



నెల్లూరు(బృందావనం) : బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో పుత్రకామేష్టి యాగాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం సంతాన సాఫల్యత కోసం వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఉభయకర్తలుగా అమర్తలూరు వెంకటేశ్వర్లుగుప్తా– గీతాంజలి, సురేంద్రనాథ్‌గుప్తా– అన్నపూర్ణ దంపతులు వ్యవహరించారు. నిర్వాహకులు అమరా మోహన్‌రావు, తన్నీరు మస్తాన్‌రావు, సోమిశెట్టి వెంకటరత్నం, హనుమంతరావు, ఆంజనేయులు, టి.వెంకటకిశోర్‌కుమార్, కె.శివప్రసాద్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



నెల్లూరు(బృందావనం) : నగరంలో సుబేదారుపేట బోసుబొమ్మ వద్ద కేతా అంకులు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు సుబ్బారావు ఆధ్వర్యంలో శనివారం శ్రీరామనవమి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కలోళ్ల సెంటర్‌లో దుప్పట్లు, చీరలు, మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్, కళాకారుడు పాటూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

14న ఎస్టీ వర్గీకరణ సభ



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : ఈనెల 14న ఎస్టీ వర్గీకరణ భేరీ సభను ఏర్పాటు చేస్తున్నట్లు యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసీ పెంచలయ్య అన్నారు. హలో యానాది.. చలో నెల్లూరు.. అనే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను నగరంలోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో శనివారం ఆవిష్కరించారు. యానాదులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. యానాది, గిరిజన ఉద్యోగు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేవూరు సుబ్బారావు యానాది, ఉద్యోగుల సంఘం జిల్లా చైర్మన్ రాపూరు కృష్ణయ్య, నాయకులు మానికల మురళి, చెంబేటి ఉష, కల్లూరు వరలక్ష్మి, తిరివీధి సతీష్‌చంద్ర, పెంచలప్రసాద్, వెంకటరమణ పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయండి



తాగునీటి సరఫరా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

నెల్లూరు(బారకాసు) : నగరపాలక సంస్థ పరిధిలో సురక్షిత తాగునీటి సరఫరా పథకం పనులను వేగవంతం చేసి అందుబాటులోకి తేవాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం, జనార్దన్‌రెడ్డి కాలనీ ప్రాంతాల్లోని ఎన్టీఆర్ సృజల తాగునీటి సరఫరా కేంద్రాలను శనివారం తనిఖీ చేసి నీటి నాణ్యతను పరీక్షించారు. అనంతరం ఆత్మకూరు బస్టాండ్, మినీబైపాస్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ వీధిదీపాల వ్యవస్థను కమిషనర్ పరిశీలించారు. స్థానిక పొదలకూరు రోడ్డు ప్రధాన మార్గంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ కార్యక్రమాలను పర్యవేక్షించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఇంజినీర్లు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు వేణు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వెంకటాచలం: మోటార్‌బైక్‌ను ఆటో ఢీకొని వ్యక్తి గాయపడిన ఘటన మండలంలోని గొలగమూడి సమీపంలో శనివారం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన మురళీధర్ బైక్‌పై గొలగమూడికి బయలుదేరాడు. సర్వేపల్లి కాలువ సమీపంలో ఎదురుగా వచ్చిన ఆటో బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మురళీధర్‌కు గాయపడగా చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు.

బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్



బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : బాబూ జగ్జీవన్‌రామ్ బడుగుల ఆశా జ్యోతి అని వైఎస్సార్‌సీపీ సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. నగరంలోని రామ్‌జీనగర్‌లో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారత ఉప ప్రధానిగా, దేశరక్షణ శాఖ మంత్రిగా బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగర నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

➡ వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులు బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ముందుకెళ్తూ ఆయన ఆశయ సాధనకు జగనన్న కృషి చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆయన ఆశయాలను పక్కనపెట్టి విధ్వంశాలు చేస్తూ బడుగులపై అక్రమ కేసులు పెడుతూ వేధిస్తోందని విమర్శించారు. దళితులకు అత్యున్నత పదవులు కల్పించి జగనన్న చరిత్ర సృష్టించారన్నారు. అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిస్తూ దళితుల అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న జగనన్న నాయకత్వం మళ్లీ రాష్ట్రానికి అవసరమని తెలియజేశారు. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పోతురాజు చంద్రశేఖర్, పార్టీ నేతలు సురేష్‌రెడ్డి, శివప్రసాద్, ఇంద్రసేనగౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

➡ నగరంలోని వేదయపాళెంలో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్ శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం వెలకట్టలేనిదని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, పలు సంఘాల నాయకులు రమణయ్య, బద్దెపూడి గిరి, బోనబోయిన ఆదిశేషయ్య, వందిటి సుబ్బయ్య, కుడుముల సుబ్బారావు, మాతంగి కృష్ణ, గుంటి కృష్ణయ్య, రవి రాఘవేంద్ర, ఆనంద రావు పాల్గొన్నారు.

➡ నెల్లూరు(వీఆర్సీసెంటర్) : నగరంలోని విద్యుత్ భవన్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎస్పీడీసీఎల్ ఎస్ఈ విజయన్ నివాళులర్పించారు. డీఈఈ శేషాద్రిబాలచంద్ర, ఈఈ లక్ష్మీనారాయణ, ఏఈ అనిల్ పాల్గొన్నారు.

➡ సీపీఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో వేదాయపాళెంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాదాల వెంకటేశ్వర్లు, కొండా ప్రసాద్, మాలకొండయ్య, సుధాకర్, రఫీఅహ్మద్, ఖలీల్, చైతన్య, ఈశ్వరయ్య, పుల్లయ్య, చిన్నయ్య పాల్గొన్నారు.

➡ వేదాయపాళెంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నగరాధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నాయకులు అల్లావుద్దీన్, సంజయ్‌కుమార్, హనీఫ్, బద్రీనాథ్, వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.

➡ నెల్లూరు(అర్బన్) : నగరంలోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డీఎంహెచ్ఓ డాక్టర్ సుజాతతో పాటు పలువురు డాక్టర్లు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడిషనల్ డీఎంహెచ్ఓ ఖాదర్‌వలీ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, జిల్లా మలేరియా నివారణాధికారి హుస్సేనమ్మ, డెమో అధికారి కనకరత్నం, డీఎస్ఓ డాక్టర్ భాస్కర్, ఏఓ నిశాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

➡ దర్గామిట్టలోని ఏపీ ఎన్జీఓ భవన్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావు, నాయకులు రామకృష్ణ, నందిమండలం ఆంజనేయవర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్కాకుల పెంచలయ్య, కరుణమ్మ, కృష్ణకుమార్, రామకృష్ణారెడ్డి, మార్కండేయులు, నవోదయ, రమేష్‌బాబు పాల్గొన్నారు.

➡ నెల్లూరు (టౌన్) : భారత రాజ్యాంగం విలువలను కాపాడుకుందామని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ శేషు, చలపతిశర్మ, నాయకులు వెంకటేశ్వర్లు, అచ్చయ్య, మురళీధరరావు పాల్గొన్నారు.

➡ స్థానిక దర్గామిట్ట క్రాంతినగర్‌లోని మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో బీటీఏ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. బీటీఏ నేతలు రమణయ్య, రమేష్, వేణుగోపా ల్, ఆదినారాయణ, మాల్యాద్రి, రఘు పాల్గొన్నారు.

➡ నెల్లూరు సిటీ : నగరంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎస్పీ కృష్ణకాంత్ శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిద్దామన్నారు.

➡ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఎక్సైజ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, శ్రీనివాస నాయుడు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

➡ నగరంలోని ఆర్టీఓ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

➡ నెల్లూరు (పొగతోట) : జిల్లా పరిషత్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ నివాళులర్పించారు. జెడ్పీ డిప్యూటీ సీఈఓ మోహన్‌రావు పాల్గొన్నారు.

➡ నెల్లూరు(బృందావనం) : జిల్లా సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో వేదాయపాళెం సెంటర్‌లోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. నిర్వాహకులు కోదూరు సత్యం, ముప్పిరాల సుబ్రహ్మణ్యం, కేశవులు, ఎ.భవాని, బి.శిరీష, కె.అనిత, డి.సీనమ్మ, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్



వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో..



ఎస్పీ కార్యాలయంలో..



జెడ్పీ కార్యాలయంలో..



జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో..



విద్యుత్ భవన్‌లో..



జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో..



ఏపీఎన్జీఓ కార్యాలయంలో..



యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో..

పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి



నెల్లూరు (టౌన్) : ఉద్యోగ, ఉపాధ్యాయులకు డీఏ, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేతన సవరణ కమిటీ జాప్యం తగదన్నారు. పీఆర్సీ, ఐఆర్‌లను వెంటనే ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు అశోక్‌బాబు, ప్రధాన కార్యదర్శి నరసింహం, ఆర్థిక కార్యదర్శి సుమన్, గౌరవాధ్యక్షుడు రాజమనోహర్, అసోసియేట్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా పరిశీలకుడు ధనుంజయనాయుడు పాల్గొన్నారు.

క్యాంపస్ డ్రైవ్‌లో 38 మంది ఎంపిక



నెల్లూరు (టౌన్) : స్థానిక పార్థసారథి నగర్‌లోని జెనెక్స్ కళాశాలలో చెన్నైకు చెందిన ఆన్ డిజిటెక్ లిమిటెడ్ క్యాంపస్ డ్రైవ్‌లో 38 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ వెంగళరెడ్డి, డైరెక్టర్ కొండలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను శనివారం అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటి వరకు మొత్తం 240 మంది జెనెక్స్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు చెప్పారు. పీజీ కళాశాల ప్రిన్సిపల్ తేజ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనిల్, ప్లేస్‌మెంట్ హెడ్ చరణ్‌తేజ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



నెల్లూరు (టౌన్) : డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో జెనెక్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ వెంగళరెడ్డి, డైరెక్టర్ కొండలరావు తెలిపారు. స్థానిక పార్థసారధినగర్‌లోని కళాశాలలో శనివారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఎస్సీలో ఉమామహేశ్వరి 10 జీపీఏ, బీబీఏలో శివపార్వతి 9.85 జీపీఏ, లిఖిత 9.5 జీపీఏ, బీసీఏలో హేమశ్రీ 9.75 జీపీఏ, నఫీసా తబుసం 9.5 జీపీఏ సాధించారన్నారు. అదే విధంగా బీకాంలో జాహ్నవి 9.75 జీపీఏ, ఎస్‌కే షా 9.65, మాధవి 9.6 జీపీఏ సాధించారని చెప్పారు. కళాశాలలో 98.9 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. కళాశాల డీన్ వెంకట్, ప్రిన్సిపల్ అనిల్, అడ్మిన్ ప్రిన్సిపల్ ఏసురత్నం పాల్గొన్నారు.

మహాలక్ష్మమ్మ సేవలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



నెల్లూరు(బృందావనం) : ఉగాది వారోత్సవాల్లో భాగంగా వీఆర్సీ సెంటర్ వద్ద 44వ డివిజన్ చాకలివీధిలోని మహాలక్ష్మమ్మ ఆలయంలో అమ్మవారికి ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ సిటీ ఇన్‌చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్పొరేటర్లు నీలి రాఘవరావు, వేలూరు ఉమామహేష్, పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, మీరా, షఫీ పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు



నెల్లూరు(బారకాసు) : జనతా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రీన్ హోమ్ రియల్ ఎస్టేట్ సంస్థ సహకారంతో స్థానిక చిల్డ్రన్స్‌పార్క్ వద్ద శనివారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణగౌడ్, సభ్యులు మధు, పోలిచెర్ల ఉదయ్‌కుమార్, పైడి చరణ్‌తేజ, తనుకు మునిబాబు, ప్రద్యుమ్నారెడ్డి పాల్గొన్నారు.

గ్రూప్–2లో ఉత్తమ ఫలితాలు



నెల్లూరు (టౌన్) : గ్రూపు–2 మెయిన్ పరీక్షా ఫలితాల్లో రాజు ఐఏఎస్ స్టడీ సర్కిల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని సర్కిల్ డైరెక్టర్ రాజు తెలిపారు. స్థానిక మద్రాసు బస్టాండ్ సమీపంలోని స్టడీ సర్కిల్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన నాగేంద్రబాబు, సాయికుమార్, కుసుమలను శనివారం అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరు గెజిటెడ్ అధికారులుగా ఎంపికైనట్లు చెప్పారు.

బైక్ ర్యాలీ నేడు

నెల్లూరురూరల్ : బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గుత్తా అశోక్‌నాయుడు ఆధ్వర్యంలో ముత్తుకూరు బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ, బైక్ ర్యాలీ ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పాల్గొంటారని, పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొనాలని కోరారు.

మానిటరింగ్ కమిటీకి అవమానం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలకు జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులను పిలవకుండా ఘోర అవమానానికి గురిచేశారని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మురళీకృష్ణయాదవ్ శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా అధికారులు కావాలనే కమిటీ సభ్యులను ఆహ్వానించలేదన్నారు. సాంఘిక సంక్షేమ శాఖలో అనేక సమస్యలు, అక్రమాలు జరుగుతున్నాయని, వాటిపై ప్రశ్నించినందుకే తమను ఆహ్వానించలేదని తెలియజేశారు. దీనిపై కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

నెల్లూరు సిటీ: మతిస్థిమితం లేని వృద్ధుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొనగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. సౌత్ ట్రాఫిక్ స్టేషన్ పోలీసుల శనివారం వివరాలు వెల్లడించారు. బాలరాజు (70) అనే వృద్ధుడికి మతిస్థిమితం లేదు. ఈనెల 2వ తేదీన బాలరాజును వేద సంస్కృతి పాఠశాలకు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. అతడిని ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన భాగవత ప్రవచనం



అవధాని కోట రాజశేఖర్‌కు సన్మానం

నెల్లూరు(బృందావనం) : వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నవాబుపేటలోని శ్రీమద్ ద్రౌపదీదేవి సమేత శ్రీకృష్ణధర్మరాజ స్వామి దేవస్థానంలో భాగవత సప్తాహ ప్రవచనం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా అవధాని కోట రాజశేఖర్ శ్రీరామచరిత్ర ఘట్టాలను వివరించారు. శ్రీరాముడి జననం, అరణ్యవాసం, దుష్ట శిక్షణ, సీతామాత స్వయంవరం, స్వామివారి కల్యాణం తదితర ఘట్టాలను తెలియజేశారు. తొలుత ఆలయ అర్చకులు మల్లవరపు లక్ష్మీ నరసింహారావు, బ్రహ్మశ్రీ గుండాపంతుల రామసుబ్రహ్మణ్యం మూలవర్లకు విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు. అవధాని కోట రాజశేఖర్‌ను ఉభయదాత కంచి జ్ఞానేంద్ర దంపతుల సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధర్మకర్త సాదా నాగేంద్రరావు, స్వామి సమయానందనాథ తదితరులు పాల్గొన్నారు.

సేవలను విస్తృతం చేయాలి



పెద్ది శివరామ్‌ప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు

నెల్లూరు(అర్బన్) : వాకర్స్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ పెద్ది శివరామ్‌ప్రసాద్ సూచించారు. నెల్లూరుకు వచ్చిన ఆయన వీఆర్సీ గ్రౌండ్‌లో వాకర్స్ క్లబ్బులను శనివారం సందర్శించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వాకర్స్ లాఫింగ్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బండారు సుబ్బారెడ్డి, రియాజ్ అహ్మద్‌లు పలు సేవా కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. అనంతరం ఆయన్ను సన్మానించారు. క్లబ్ గౌరవాధ్యక్షుడు నన్నే సాహెబ్, ఉపాధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు ఆర్.వెంకటేశ్వరరావు, విజయకుమార్, రవికుమార్, ఆజాద్, జాకీర్, కోశాధికారి జీఎస్ ప్రసాద్, ఇంటర్నేషనల్ పూర్వపు గవర్నర్ నేతాజీ సుబ్బారెడ్డి, రీజినల్ కౌన్సిలర్ ఎమ్వీరెడ్డి, గవర్నర్ ఎలెక్ట్ బలరామనాయుడు, ఎల్‌కే రెడ్డి, నళినిమోహన్ పాల్గొన్నారు.

➡ నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ పి.శివరామ్‌ప్రసాద్, కార్యదర్శి మురళీకృష్ణ, కోశాధికారి సత్యనారాయణను శనివారం ఘనంగా సన్మానించారు. మాజీ గవర్నర్ రాఘవేంద్రశెట్టి, మేకల నరేంద్రరెడ్డి, అధ్యక్షుడు చింతల అమరేందర్‌రెడ్డి, కార్యదర్శి రవిచంద్ర, కోశాధికారి గోపినాథ్, సుబ్బరాజు, కేఎంకేరెడ్డి పాల్గొన్నారు.

త్యాగరాజ మందిరంలో పూజలు



నవగ్రహ కీర్తనలు ఆలపిస్తున్న నాగలక్ష్మి

నెల్లూరు(బృందావనం) : వేదాయపాళెంలోని త్యాగరాజస్వామి మందిరంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సీతాష్టమిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవీనవావరణ, లలితా సహస్రనామార్చన, కల్యాణ తలంబ్రాలసేవ తదితర పూజా కార్యక్రమాలను గోసుకొండ వెంకటరమణశర్మ, శ్రీనివాస్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.నాగలక్ష్మి నవగ్రహ కీర్తనలను వీణవాద్యంతో ఆలపించారు. కార్యక్రమాలను ధర్మకర్త ఎనమండ్ర చైతన్యకుమార్– వైష్ణవి దంపతులు పర్యవేక్షించారు.

శ్రీరామనవమికి కళా వందనం

నెల్లూరు(బృందావనం) : శ్రీరామనవమి సందర్భంగా సింహపురి కళాకారులు శనివారం కళాత్మకంగా శుభాకాంక్షలు తెలిపారు.


➡ హరనాథపురానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, ఉపాధ్యాయుడు సోమా పద్మారత్నం మర్రి ఆకుపై ధనస్సును చేతబట్టిన శ్రీరాముని రూపాన్ని కార్వింగ్‌తో తీర్చిదిద్ది ప్రణమిల్లారు.

➡ భక్తవత్సలనగర్‌కు చెందిన కార్పెంటర్ ఎం.శ్రీనివాసులు చొక్కా గుండీలతో కల్యాణ మండపాన్ని తీర్చిదిద్ది, సీతారాముల కల్యాణ ఘట్టం చిత్రాన్ని నేత్రపర్వంగా తీర్చిదిద్దారు.



మర్రిఆకుపై బాలరాముని రూపం

➡ మూలాపేట బ్రాహ్మణవీధికి చెందిన కళాకారుడు, ఉపాధ్యాయుడు గంధవళ్ల ఉమాశంకర్ మర్రిఆకుపై బాలరాముని సుందర రూపాన్ని చెక్కి భక్తిని చాటుకున్నారు.



చొక్కా గుండీలతో కళాకృతి



మర్రి ఆకుపై శ్రీరాముని రూపం